పీఆర్సీ, బకాయిలు అనుమానమే..?

అప్పులు, వడ్డీలకే సర్కార్ ఆదాయం

బిల్లుల చెల్లింపులకు రొక్కం సున్నా

ఏప్రిల్‌లో రాని రూ.500 కోట్లు !

ఆందోళనలో ఉద్యోగ, ఉపాధ్యాయులు

పెండింగ్‌లోనే

రూ.8 వేల కోట్ల బిల్లులు

ఎమ్మెల్సీలపై పెరుగుతున్న ఒత్తిడి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ వేతనాలు, పెండింగ్ బిల్లులు ఇప్పట్లో వచ్చేలా కనిపించడం లేదు. ఏండ్లు గడుస్తున్నా బకాయిలు పెండింగ్‌లోనే ఉంటున్నాయి. ఇక పీఆర్‌సీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తెస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి రవీంద్రభారతిలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి.

అప్పులు రూ.8.15 లక్షల కోట్లు

సీఎం మాటల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి రూ.8.15 లక్షల కోట్ల అప్పులున్నాయి. ఇందులో గత బీఆర్ఎస్ సర్కారు చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికే కొత్తగా రూ.1.58 లక్షల కోట్ల మేర మళ్లీ రుణాలు తేవాల్సి వచ్చింది. కాగా ప్రతినెలా సర్కారుకు రూ.18 వేల కోట్ల ఆదాయం మాత్రమే వస్తున్నది. సుమారు రూ. 22 వేల కోట్ల ఆదాయం వస్తేనే ప్రభుత్వ కనీసావసరాలు తీరుతాయని సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ బకాయిలు రూ. 8 వేల కోట్లు ఎప్పుడు చెల్లిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. దాదాపు రెండేండ్ల కుగాపైగానే బకాయిలు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి.

అత్యవసర బిల్లులకు జై

ఉద్యోగులు, రిటైర్జైనవారికి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులకు నిధులు ఏ ప్రాతిపదికన విడుదల చేయాలో చెప్పాలని ఉద్యోగ సంఘాలను ఆర్థికశాఖ గతనెలలోనే కోరింది. అయితే, నెలకు రూ.500 కోట్ల చొప్పున విడుదల చేసినా బకాయిలన్నీ చెల్లించేందుకు 10 నెలల నుంచి ఏడాది సమయం పడుతుందని ఆర్థికశాఖ వర్గాల అంచనా. ఈ నేపథ్యంలో పాత బిల్లుల్లో ముందు ఇవ్వాల్సినవి, కొంత ఆలస్యమైనా పరవాలేదనుకున్నవి చెప్పాలని ఉద్యోగ సంఘాలను అడిగింది. ఉద్యోగులతో చర్చించిన అనంతరం సంఘాల నేతలు ఉద్యోగుల వైద్యఖర్చుల బిల్లులు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకూ పెండింగులో ఉన్నాయనీ, వాటిని ముందుగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్టు సమాచారం. ఇక రిటైర్జైన వారికి చెల్లించాల్సిన బిల్లుల మొత్తాలు రూ.10 లక్షల నుంచి 50 లక్షల దాకా ఉన్నట్టు సమాచారం. అయితే, చిన్న మొత్తాలకే ఆర్థికశాఖ ప్రాధాన్యతినిస్తున్నది.

పెరిగిన వ్యయం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో కొత్తగా నియామకాలు చేసినందున ఉద్యోగులకు జీతభత్యాల వ్యయం సర్కారుపై పెరిగినట్టు ఆర్థిక శాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది జీతాల చెల్లింపులకు మొత్తం రూ.40 వేల కోట్లు అవసరమని బడ్జెట్‌లో అంచనా వేయగా, గత ఏప్రిల్ నుంచి జనవరి నాటికే ఇందులో 88.8 శాతం అంటే రూ.35,555 కోట్లు చెల్లించినట్టు సమాచారం.

గతేడాది ఇదే సమయంలో రూ.32,650 కోట్లు ఇచ్చినట్టు సమాచారం. అంటే గతేడాది కన్నా ఈ ఏడాది రూ.2,905 కోట్లు పెరిగాయి. ఈ ఏడాది పింఛన్లకు బడ్జెట్‌లో రూ.11,641 కోట్లు కేటాయించగా, తొలి 10 నెలల్లోనే రూ.14,153 కోట్లు ఆర్థికశాఖ చెల్లించింది. దీంతో ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదని ఇటు అధికారులు, అటు మంత్రులు అభిప్రాయ పడుతున్నారు. ఈ ఏడాది ఉద్యోగ, పదవీ విరమణలు అధికంగా ఉన్నందు వల్ల పింఛన్ల భారం క్రమంగా పెరుగుతున్నట్టు సమాచారం.

ఎమ్మెల్సీలపై ఒత్తిడి

సర్కారు ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా తాము ఎన్నుకున్న ప్రతినిధులు ఆశించినస్థాయిలో చొరవచూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కూడిన జేఏసీ ఏర్పాటైంది. ముగ్గురు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు సైతం ఉన్నారు. వీరంతా సర్కారుపై ఒత్తిడిని పెంచడం లేదనే భావన ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో నెలకొంది.

ఏప్రిల్ బకాయి రూ. 500 కోట్లు ఇస్తేనే

నెల రోజుల కింద ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఎమ్మెల్సీలతో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. పెండింగ్ బకాయిల్లో నుంచి ప్రతినెలా రూ. 500 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. సీఎం సైతం అంగీకరించారు. కాగా ఏప్రిల్ నెల బకాయిలు విడుదల కాలేదు. కాగా అప్పులు, బకాయిలు ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం అన్యాపదేశంగా పీఆర్సీ, బకాయిలు ఇవ్వలేమని చెప్పకనే చెప్పేశారు. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో గుబులు ప్రారంభమైంది. ప్రతినెలా ఈఎంఐల చెల్లింపు, ఇతర అవసరాల కోసం ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో సీఎం మాటలు నిరాశకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ పథకాలకు నిధుల కొరత ఉంది. అప్పులు తెచ్చే అవకాశాలు సన్నగిల్లాయి. ఈపరిస్థితుల్లో ఆర్థిక పరిస్థితులను ప్రజలకు చెప్పడం మినహా మరో మార్గం లేదనే తలంపుతో రేవంత్ సర్కారు ఉంది. ఒకవేళ ఏదైనా ఆర్థిక వెసులుబాటు కలిగి పెండింగ్ బిల్లులు చెల్లిద్దామంటే, అవి భారీగా ఉన్నాయనే భావనలో ఆర్థిక శాఖ అధికారులు ఉన్నారు.

బిజినెస్

భారత వృద్ధికి యూఎస్ టారిఫ్‌ల దెబ్బ

- ఈ ఏడాది వృద్ధి 6.3 శాతమే..!
- ఎస్‌అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థపై అమెరికా టారిఫ్‌లు ప్రతికూల ప్రభావం చూపనున్నాయని ఎస్‌అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ అంచనాలను 20 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.3 శాతానికి పరిమితం చేసింది. వచ్చే 2026-27లోనూ వృద్ధి 6.5 శాతంగానే ఉండొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఈ అంచనాలు వరుసగా 6.5 శాతం, 6.7 శాతంగా ఉన్నాయి. ఇటీవల ఆర్‌బీఐ కూడా 2025-26లో భారత వృద్ధి రేటు 6.7 శాతం నుంచి 6.5 శాతానికి కోత పెట్టింది. అమెరికా విధానాలతో నెలకొన్న వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో జీడిపి అంచనాలను తగ్గిస్తున్నట్టు తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలపై భారీగా సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇది తీవ్ర మందగమనానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరించడం, ట్రంప్ విధానాలపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు నెలకొనడంతో పెంచిన టారిఫ్‌లను 90 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్ సహా ఇతర దేశాల వృద్ధి అంచనాలను ఎస్‌అండ్‌పీ వెల్లడించింది. అమెరికా, కెనడా, యూరప్, జర్మనీ, ఇటాలి, చైనా, జపాన్, బ్రిటన్ దేశాలపై టారిఫ్‌ల ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ ఏడాది అమెరికా జీడీపీ 60 బేసిస్ పాయింట్లు (0.60 శాతం) తగ్గి 1.5 శాతానికే పరిమితం కానుందని పేర్కొంది. వచ్చే ఏడాది 1.7 శాతంగా ఉండొచ్చని తెలిపింది. "అమెరికా దిగుమతి సుంకాల పెరుగుదల, వాణిజ్య ప్రతీకారం, కొనసాగుతున్న రాయితీలు, తదనంతరం మార్కెట్‌ల అల్లకల్లోలం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థలను ఆందోళనకు గురి చేస్తోన్నాయని ఎస్‌అండ్‌పీ గ్లోబల్ రేటింగ్స్ గ్లోబల్ చీఫ్, ఎకనామిస్ట్ పాల్ గ్రుయెన్ వాల్డ్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలలో వృద్ధి తగ్గుదలకు ప్రమాదం పెరిగినప్పటికీ, అలాగని భారీ మందగమనం ఉంటుందని భావించడం లేదన్నారు. అదే విధంగా ఈ సమయంలో అమెరికా మాంద్యాన్ని ఊహించలేమన్నారు. భారత వృద్ధి రేటు అంచనాలకు ఇటీఇవల ప్రపంచ బ్యాంక్ కోత పెట్టింది. దేశంలో మూలధన వ్యయాల తగ్గుదలకు తోడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో బలహీనత, అమెరికా విధాన అనిశ్చితి నేపథ్యంలో భారత జీడీపీ 0.4 శాతం తగ్గి 6.3 శాతానికి పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఈ అంచనా 6.7 శాతంగా ఉంది. భారత్‌లో ప్రయివేటు పెట్టుబడులు, ప్రభుత్వ మూలధన వ్యయాలు నెమ్మదించడం వల్ల గడిచిన 2024-25లోనూ వృద్ధి నిరాశపర్చిందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది.

అమరావతికి సహకరిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టు లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కతజ్ఞతలు చెబుతున్నా" అన్నారు."ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగు తుంది. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారు తుంది. హరితశక్తి, స్వచ్ఛపరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుంది" అని చెప్పారు.

కనెక్టివిటీకి కొత్త అధ్యాయం..

"ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు అధికంగా నిధులు కేటాయించాం. గత పదేండ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం" అని చెప్పారు."వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీమాల్ అభివృద్ధి చేస్తున్నాం" అని మోడీ తెలిపారు.

విశాఖలో యోగా డేకు హాజరవుతా

"విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేండ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్ర చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు" అని ప్రధాని తెలిపారు.

రైతు కష్టం 'కన్నీటి' పాలు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రంలో కొట్టుకుపోయింది. సూరారం, బెంగుళూరు, అంబటిపల్లి ఇతర వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పూర్తిగా తడిసి ముద్దైంది. గణపురం మండలంలో కరెంటు పోల్స్ నేలకొరిగాయి. సీతారాంపురం గ్రామంలో మంచినీటి కష్టాలు ఏర్పడటంతో శుక్రవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాల వెంకటేష్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో జనరేటర్ సహాయంతో బోరు నడిపించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంతోపాటు నార్లాపూర్, కాటాపూర్, మేడారం, మిగతా గ్రామాల రైతుల ధాన్యం తడిసింది. కొనుగోలు కేంద్రాల్లో నిల్వచేసిన ధాన్యం కూడా తడిసి ముద్దైపోయింది.

చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఎగ్జిబిషన్లు

యూనిఫామ్స్ మెటీరియల్ కొనుగోళ్లు

సహకార శాఖ బ్యాంక్ మరింత

అభివృద్ధి చెందాలి

నిలిచిన రైతు రుణమాఫీ నెల రోజుల్లోపు

పూర్తి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పోచంపల్లిలో కో-ఆపరేటివ్ అర్బన్

బ్యాంక్ ప్రధాన కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి, భూదాన్ పోచంపల్లి

చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయిస్తామని, చేనేత వస్త్రాలు డూప్లికేట్‌ను నివారిస్తామని వ్యవసాయ, మార్కెటింగ్, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో తడక రమేష్ ఆధ్వర్యంలో కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, చేనేత సదస్సులో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. కేవలం వెయ్యి మంది ఖాతాదారులు, రూ.6.50 లక్షలతో ప్రారంభించిన సహకార బ్యాంకు నేడు రూ.400 కోట్లతో లక్ష మంది ఖాతాలతో అభివృద్ధి చెందడం ఐక్యతకు, అంకితభావానికి నిదర్శనమన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించొచ్చని నిరూపించారన్నారు. కొంగర భాస్కరరావు ఆశయాన్ని నిలబెట్టారన్నారు. భూదాన్ ఉద్యమానికి పేరొందిన పోచంపల్లి ప్రాంతంలో ధాన్యం కూడా ఎక్కువగా పండుతుందన్నారు. చేనేత రంగాలను ప్రోత్సహించేందుకు పొదుపు పథకం ద్వారా రూ.290 కోట్లు విడుదల చేశామన్నారు. రూ.75 వేల నుంచి రూ 1.50 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. చేనేత వస్త్రాలు డూప్లికేట్ రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల ద్వారా యూనిఫామ్స్ మెటీరియల్స్ కొనుగోలు చేయిస్తామని చెప్పారు. ఐఐహెచ్‌టీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. సాంకేతికంగా నిలిచిపోయిన రైతుల రైతు రుణమాఫీ నెల రోజుల్లోపు అందుతుందని తెలిపారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీగా ఏర్పడటం, యునెస్కో వారిచే హెరిటేజ్ గ్రామంగా గుర్తింపు తెచ్చుకోవడం సంతోషకరమన్నారు.

రాష్ట్ర చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. పొదుపు పథకాలన్నీ అమల్లోకి తెస్తామన్నారు. ఆర్డీలు కట్టిస్తామన్నారు. ప్రతి చేనేత కార్మికుడికీ రూ.18 వేలు, అనుబంధ కార్మికుడికి రూ.6 వేలు జమ చేసే పద్ధతి వచ్చే నెల నుంచి అమల్లోకి వస్తుందన్నారు. చేనేత వస్త్రాలైన బెడ్‌షీట్లు, టవల్స్, లుంగీలు మార్కెటింగ్ చేసేందుకు ప్రోత్సాహకంగా షోరూమ్‌లను ఏర్పాటుచేసి విక్రయానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. టెక్స్‌టైల్స్ డిప్లొమా కోర్సులో 60 మంది అభ్యసిస్తున్నారని తెలిపారు. గతంలో 57 ఏండ్ల వారికే బీమా వర్తించేదని, ప్రస్తుత ప్రభుత్వం వయసుతో నిమిత్తం లేకుండా వృద్ధులకు కూడా ఐదు లక్షల బీమా వర్తింపజేస్తుందని తెలిపారు. బ్యాంక్ చైర్మెన్ తడక రమేష్, బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్ మాట్లా డుతూ.. పోచంపల్లి కోఆపరేటివ్ బ్యాంకు అంచలం చెలుగా ఎదుగుతూ మెరుగైన సేవలు అందించడం పట్ల అనేక అవార్డులను సాధించిందని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సొంత సంస్థగా నడిపించినప్పుడే సహకార సంఘాలు బలపడతా యన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చేనేత సంఘాలన్నీ కలిసి ఐక్యంగా నిలబడటం అభివృద్ధికి చిహ్నం అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ పేరిట నెలకొల్పిన అవార్డ్స్ కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తడక వెంకటేశం, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మురళి మదన్‌గోపాల్ స్వామి, భువనగిరి మార్కెట్ చైర్మెన్ రేఖ బాబురావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి, నాయకులు గర్దాస్ బాలయ్య, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

త్వరలో ఎంజి విండ్సర్ ప్రో ఆవిష్కరణ

న్యూఢిల్లీ: జేఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ త్వరలో విండ్సర్ ఇవిలో కొత్త వేరియంట్ విండ్సర్ ప్రోను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. కొత్త బ్యాటరీ ప్యాక్‌తో, మరిన్ని కొత్త టెక్ ఫీచర్లతో ప్రో రానుందని పేర్కొంది. విండ్సర్‌లో ఇప్పటి వరకు ఈ సంస్థ 20,000 యూనిట్లను విక్రయించింది. విండ్సర్ ప్రోపై మరిన్ని ఆశలు పెట్టుకుంది. మే6న విండ్సర్ ప్రోను ఆవిష్కరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: "చోళ క్రెస్ట్", నెం54& 55, సూపర్ జ-4, తిరు వి కా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.

బ్రాంచ్ కార్యాలయం: 2వ అంతస్తు, నెం.18-19-28 3బి, మహాశక్తి నగర్, ఇండియన్ బ్యాంక్ వెనుక, సిద్దిపేట (టిఎస్)-502103.

(స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్& అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ఇప్పటి నుంచి ద యాక్ట్‌గా పిలుస్తారు మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(12) ద్వారా సంక్రమించిన అధికారాలు మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని రూలు3 ప్రకారం రుణగ్రహీతలకు బకాయిలు చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసులు పంపడం జరిగింది. సదరు నోటీసులో రుణగ్రహీతల పేర్లు కాలమ్(బి)లో తేదీలు కాలమ్ (సి)లో డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తాన్ని కాలమ్(డి)లో పొందుపర్చబడినవి. డిమాండ్ నోటీసు ముట్టిన తేదీ నుంచి బకాయిని 60రోజుల్లోపు చెల్లించాలని కోరడమైనది. రుణగ్రహీతలు బాకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(4) తో పాటు చదవదగిన నిబంధన 8 సబ్ సెక్షన్ (4) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న కంపెనీ వద్ద తనఖాపెట్టిన ఆస్తిని కాలమ్(ఇ)లో పొందుపర్చిన తేదీలో స్వాధీనం చేసుకున్నారు. ఇందుమూలంగా రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించదమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు మరియు సదరు ఆస్తులు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్& అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జుకు లోబడి వుంటుందని తెలియజేయునైది. కాలమ్(డి)లో పొందుపర్చిన బకాయిల చెల్లింపునకు లోబడి ఛార్జ్ ఉంటుందని తెలియజేయునైది. సదరు యాక్ట్‌లోని సెక్షన్13 సబ్ సెక్షన్ 8 ప్రకారం, తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు లభ్యమయ్యే కాలపరిమితి, పూర్తి బకాయి చెల్లింపులు అనగా కాస్ట్స్, ఛార్జీలు, వ్యయాలను విక్రయ ప్రకటన చెల్లింపు లోబడి ఉంటుంది.

క్ర సం	రుణగ్రహీత పేరు మరియు చిరునామా & లోన్ అకౌంట్ నెంబర్ (బి)	డిమాండ్ నోటీసు తేది	బకాయి ఉన్న మొత్తం	స్వాధీనం తేదీ
[A]	[B]			
1	లోన్ అకౌంట్ నెంబర్ : ML01SII00000050347 1.ప్రవంతి ఖైరి (దరఖాస్తుదారు), ఇంటి నెం.1-4-58,శబరి స్కూల్ దగ్గర, వెంకంపేట్, కరీంనగర్, తెలంగాణ-505301. 2) దీప్తినాథ్ ఫ్యాబ్రిక్ అండ్ టెక్స్‌టైల్ (సహ-దరఖాస్తుదారు), ఇంటి నెం.1-4-58, శబరి స్కూల్ దగ్గర, వెంకంపేట్, కరీంనగర్, తెలంగాణ-505301. 3) అమర్‌రాములు ఖైరి (సహ-దరఖాస్తుదారు), ఇంటి నెం.1-4-58,శబరి స్కూల్ దగ్గర, వెంకంపేట్, కరీంనగర్, తెలంగాణ-505301.	[C] 07-02-2025	[D] రూ. 22,00,502/- తేది:07-02-2025 నాటికి వడ్డీతో పాటుగా	[E] 02-05-2025

ఆస్తికి సంబంధించిన వివరాలు (ఇ) : ఆస్తికి సంబంధించి టిన్ రేకులతో పాటుగా ఖాళీ స్థలం కలిగిన ఎంసి నెం.164-58 (పాత నెం.9-2-27), విస్తీర్ణం :148.48చ.గ లేదా 124.12చ.మీ. (డబ్ల్ గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 667.74చ.అ. & ప్రహరీ గోడ:20.58 అర్ ఎఫ్‌టిఎస్)వెంకంపెట్ లొకాలిటీ, సిరిసిల్ల సబ్‌డివిజన్& 85 జిల్లా: రాజన్న సిరిసిల్ల మరియు సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్: సిరిసిల్ల& రిజిస్ట్రేషన్ జిల్లా: కరీంనగర్ మరియు హద్దులు: నాత్తరం: ప్రస్తుతమున్న 26'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: కొలిపాక మల్లేశం యొక్క ఇంటి నెం.1-4-58/1, తూర్పు: దాసరి సత్తవ యొక్క ఇంటి నెం.1-4-77, పడమర: జిందాం సుధాకర్ యొక్క ఇంటి నెం.1-4-57.

రెండింటిని కలుపుకొని భవనాలు మరియు నిర్మాణాలతో పాటుగా అనగా నిర్మితమైన/ నిర్మించనున్న వాటికి సంబంధించిని అన్ని రకాల బిగింపులు మరియు ఫిట్టింగ్స్‌తో పాటుగా కలిపి పేర్కొనబడింది.

తేది:03-05-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సిరిసిల్ల మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్